గురువారం 05-09-2024

# ముందడుగు

దినపత్రిక

సంపుటి: 1, సంచిక: 447 పేజీలు: 4 | ₹6

EPAPER.MUNDADUGU.COM

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD | KARIMNAGAR | WARANGAL | JAGITYAL | KHAMMAM | NALGONDA | MAHABOOBNAGAR | NIZAMABAD

మీ ప్రాంతంలో జరిగే ఏలాంటి సమస్య ఐనా ముందడుగు దృష్టికి తీసుకురండి.. సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేద్దాం. మీ ప్రాంతంలో మీరు ముందడుగు పౌర పాత్రికేయుడిగా పనిచెయొచ్చు.. మీ సమస్యలపై స్పందించండి..

Mundadugu whatsapp: 9491114616

email: mundadugu111@gmail.com

## బ్రూనై, ఇండియా మధ్య విమాన సర్వీసులు

### బ్రూనై సుల్తాన్‌తో ప్రధాని మోడీ భేటీ

### ద్వైపాక్షిక అంశాలపై ఇరువురు సుదీర్ఘ చర్చలు



ముందడుగు జాతీయం: భారత ప్రధాని నరేంద్ర మోడీ బ్రూనై పర్యటన సందర్భంగా ఆ దేశ సుల్తాన్ హాజీ హసనల్ బోల్కియాతో భేటీ అయ్యారు. రక్షణ, వాణిజ్యం, ప్రాంతీయ సహకారం వంటి ద్వైపాక్షిక అంశాలపై ఇరువురు సుదీర్ఘ చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ కీలక ప్రకటన చేశారు. త్వరలో ఇరు దేశాల మధ్య నేరుగా విమాన సర్వీసులను ప్రారంభించనున్నట్లు తెలిపారు. బుధవారం ఉదయం సుల్తాన్ అధికారిక నివాసం ఇస్తానా నురుల్ ఇమాన్‌కు చేరుకున్న ప్రధాని మోడీకి బోల్కియా, ఆయన కుటుంబ సభ్యులు ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం ఇరువురు నేతలు ద్వైపాక్షిక చర్చలు జరిపారు. అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ.. "భారత యాక్ట్ ఈస్ట్ పాలసీ, ఇండో-పసిఫిక్ విజన్‌లో బ్రూనై మాకు ముఖ్య భాగస్వామి. ఇరు దేశాల సంస్కృతి, సంప్రదాయాలు, ప్రజల భావోద్వేగాలను పరస్పరం గౌరవించుకుంటాం. ఈ పర్యటనతో రెండు దేశాల మధ్య వ్యూహాత్మక, ద్వైపాక్షిక భాగస్వామ్యం మరింత బలోపేతం అవుతుందని విశ్వసిస్తున్నా" అని మోడీ వెల్లడించారు.



## వైద్యుల భద్రతపై కేంద్రం రాష్ట్రాలకు లేఖ

### పలు సూచనలు చేసిన కేంద్ర ప్రభుత్వం

ముందడుగు జాతీయం: దేశంలోని వైద్యుల భద్రతపై కేంద్రం రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు లేఖ రాసింది. వారి భద్రత కోసం తీసుకున్న (కార్యాచరణ ప్రణాళిక) చర్యలపై సెప్టెంబర్ 10వ తేదీలోపు నివేదికను అందించాలని ఆదేశించింది. ఈ మేరకు కేంద్ర వైద్యారోగ్య కార్యదర్శి అపూర్వ చంద్ర ఈ లేఖ పంపారు. కోల్‌కతాలో వైద్యురాలిపై అత్యాచార ఘటనపై దేశవ్యాప్తంగా పెను దుమారం కొనసాగుతోంది. ఓ వైపు దీనిపై ఆందోళనలు జరుగుతుండగానే.. ఉత్తరాఖండ్, మహారాష్ట్ర ..తదితర రాష్ట్రాల్లో వైద్యులు, నర్సులపై అఘాయిత్యాలు, దాడుల వంటి ఘటనలు చోటుచేసుకోవడం దిగ్భ్రాంతి కలిగించింది. వైద్యుల భద్రతకు సంబంధించి ఇటీవల సుప్రీంకోర్టు కీలక సూచనలు చేసిన సంగతి తెలిసిందే. ఆ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కూడా రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలను అప్రమత్తం చేసింది. మిగతా 2లో



## మేకప్ లేకుంటే కంగనను ఎవరూ గుర్తుపట్టరు

మిగతా 2లో



## రోడ్లు ఊడ్చే ఉద్యోగాలకు డిగ్రీ, పిజీ అభ్యర్థులు దరఖాస్తు

మిగతా 2లో



## ఉత్తర కొరియాలో 30 మంది అధికారులకు ఉరి

మిగతా 3లో



## కలిసి చేస్తే.. కలదు సుఖం

మిగతా 4లో

## హెల్మెట్ ధరించకపోవడం వల్లే ఎక్కువ మరణాలు

### కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఆందోళన



ముందడుగు జాతీయం: దేశంలో రోజురోజుకు రోడ్డు ప్రమాదాలు పెరిగిపోతూనే ఉన్నాయి. రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువ మరణాలకు ప్రధాన కారణం హెల్మెట్ ధరించకపోవడం వల్లే మిగతా 2లో

## ఎమ్మెల్యేలు పార్టీ మారితే పెన్షన్ కట్

### హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం

ముందడుగు హిమాచల్ ప్రదేశ్: ఎవరైనా ఎమ్మెల్యేలు పార్టీ మారితే పెన్షన్ సదుపాయం నిలిపివేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దీనికి సంబంధించిన సవరణ బిల్లుకు రాష్ట్ర శాసనసభ బుధవారం ఆమోదం తెలిపింది. ఫిరాయింపుల నిరోధక చట్టం కింద అనర్హత వేటును ఎదుర్కొన్న ఎమ్మెల్యేలకు ఈ కొత్త నిబంధన వర్తించనుంది. ఫిరాయింపులను అరికట్టేందుకు హిమాచల్‌ప్రదేశ్ శాసనసభ (సభ్యుల పింఛన్లు, అలవెన్సులు) సవరణ బిల్లు - 2024ను రాష్ట్ర ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు మంగళవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. దీనిపై సుదీర్ఘంగా



చర్చించిన అనంతరం బుధవారం ఓటింగ్ నిర్వహించి ఈ బిల్లును శాసనసభ ఆమోదించింది. "ఏదైనా ఒక సమయంలో ఫిరాయింపు నిరోధక చట్టం కింద అనర్హత వేటును ఎదుర్కొన్న శాసనసభ్యులు ఇకపై పింఛను పొందే వెసులుబాటు ఉండదు" అని ఈ బిల్లులో పేర్కొన్నారు.

# మేకప్ లేకుంటే కంగనను ఎవరూ గుర్తుపట్టరు

## హిమాచల్ ప్రదేశ్ నేగి వివాదాస్పద వ్యాఖ్యలు



ముందడుగు హిమచల్‌ప్రదేశ్:
బీజేపీ ఎంపీ, నటి కంగనా రనౌత్‌పై హిమాచల్ ప్రదేశ్ మంత్రి జగత్ సింగ్ నేగి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఎలాంటి మేకప్ లేకుంటే కంగనను ప్రజలు గుర్తించలేరని వ్యాఖ్యానించారు. ఇటీవలే హిమాచల్ ప్రదేశ్‌ను భారీ వరదలు అతలాకుతలం చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో హిల్‌స్టేట్‌లోని వరద ప్రభావిత ప్రాంతాన్ని గత నెలలో కంగన సందర్శించారు. ఈ సందర్భంగా బాధితులను పరామర్శించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను అప్పట్లోనే నటి ఎక్స్ వేదికగా షేర్ చేశారు. ఆ ఫొటోలపై జగత్ సింగ్ నేగి తాజాగా వివాదాస్పదంగా స్పందించారు. ఆ రాష్ట్ర అసెంబ్లీలో మాట్లాడుతూ.. ‘అంతా సాధారణ స్థితికి వచ్చాక కంగన రాష్ట్రానికి వచ్చారు. భారీ వర్షా లు పడతాయని హెచ్చరికలు వచ్చినప్పుడు ఆమె రాలేదు. సొంత నియోజకవర్గం మండిలో తొమ్మిది మంది మరణించినప్పుడు ఆమె రాలేదు. వర్షం పడుతున్నప్పుడు మేకప్ కొట్టుకుపోతుంది.. అందుకే ఆమె రావడానికి ఇష్టపడలేదు. మేకప్ లేకుండా ఆమెను ప్రజలు గుర్తించలేరు. వరద పరిస్థితి మెరుగుపడినాక వచ్చి మొసలి కన్నీరు కార్చారు’ అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

## వైద్యుల భద్రతపై కేంద్రం
# రాష్ట్రాలకు లేఖ

(మొదటిపేజీ తరువాయి)
పని ప్రదేశంలో వైద్యారోగ్య సిబ్బందికి భద్రత నిమిత్తం అవసరమైన చర్యలను సూచించింది. ఈ మేరకు రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు, డీజీలకు కేంద్ర ఆరోగ్యశాఖ కార్యదర్శి లేఖ రాసిన సంగతి తెలిసిందే. తాజా లేఖలో ఆ చర్యలను ప్రస్తావించింది.

### కేంద్రం చేసిన సూచనలివే..

వైద్యారోగ్య సిబ్బంది రక్షణ కోసం ఉన్న చట్టాలు, వారిపై దాడులకు పాల్పడితే బాధ్యులకు విధించే శిక్షలకు సంబంధించిన వివరాలను ఆసుపత్రి ప్రాంగణంలో స్పష్టంగా ప్రదర్శించాలి. ఇంగ్లీష్‌తో పాటు స్థానిక భాషల్లో ఈ నోటీసులు ఉండాలి. ఆసుపత్రుల్లో హింసాత్మక ఘటనల నియంత్రణ, వైద్యుల భద్రత కోసం అమలు చేయాల్సిన వ్యూహాల కోసం సీనియర్ వైద్యులు, పాలనాధికారులతో కమిటీలను ఏర్పాటు చేయాలి. ఆసుపత్రుల్లోని కీలక ప్రదేశాల్లోకి సాధారణ ప్రజలు, రోగుల బంధువుల కదలికలపై నియంత్రణ ఉండాలి. విజిటర్ పాస్ పాలసీని కఠినంగా అమలు చేయాలి. రాత్రి విధుల సమయంలో క్యాంపస్‌లోని ఒక ప్రదేశం నుంచి మరో ప్రదేశానికి రెసిడెంట్ డాక్టర్లు, నర్సులు సురక్షితంగా వెళ్లేలా సదుపాయాలు కల్పించాలి. రాత్రివేళల్లో ఆసుపత్రి క్యాంపస్‌లోని అన్ని భవనాలు, హాస్టళ్లలో తగిన వెలుతురు ఉండేలా చూడాలి. రాత్రి విధుల సమయంలో హాస్పిటల్ క్యాంపస్‌లో రొటీన్ పెట్రోలింగ్ ఏర్పాటు చేయాలి. ఆసుపత్రిని స్థానిక పోలీసు స్టేషన్‌కు అనుసంధానం చేయాలి. లైంగిక వేధింపులపై విచారణ కోసం అంతర్గత కమిటీని ఏర్పాటు చేయాలి. క్యాంపస్‌లోని ప్రతి మూలా సీసీటీవీ కెమెరాలు పనిచేసేలా చూస్తూ వాటిని నిరంతరం పర్యవేక్షించాలి.

## హెల్మెట్ ధరించకపోవడం వల్లే
# ఎక్కువ మరణాలు

(మొదటిపేజీ తరువాయి)
అనేకమంది మరణిస్తున్నారని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఆందోళన వ్యక్తం చేశారు. అందువల్ల ద్విచక్ర వాహన తయారీదారులు వాహన కొనుగోలుదారులకు తగ్గింపు ధర లేదా సహేతుకమైన ధరలకు హెల్మెట్లను అందించాలని కోరారు. బుధవారం ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. "2022లో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో 50,029మంది హెల్మెట్ ధరించకపోవడం వల్లే ప్రాణాలు కోల్పోయారు. అందువల్ల, ద్విచక్ర వాహన తయారీదారులకు నా అభ్యర్థన ఏంటంటే.. వాహనం కొనుగోలు చేసేవారికి హెల్మెట్‌లపై కొంత డిస్కౌంట్ ఇవ్వగలిగితే ప్రజల ప్రాణాల్ని కాపాడగలం అనిపించింది" అన్నారు. పాఠశాల బస్సులకు కూడా పార్కింగ్ ఏర్పాటుకు సంబంధించి ఒక ప్లాన్ రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. మోటారు వాహనాల (సవరణ) చట్టం, 2019 ట్రాఫిక్ నేరాలపై భారీగా ఫైన్‌లను అమలు చేసిందన్న ఆయన.. నిజానికి దీన్ని సమర్థంగా అమలుచేయడం కూడా పెద్ద సవాల్‌గా ఉందన్నారు. దేశంలోని ప్రతి తాలుకాలో డ్రైవింగ్ స్కూల్ ప్రారంభించాలన్నది తన ఆశయమని తెలిపారు.


## పూర్తి ఫైనాన్షియల్ సూట్ గిగాని
# ప్రారంభించిన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్

HDFC BANK
We understand your world

ముందడుగు హైదరాబాద్:
భారతదేశంలోని అతిపెద్ద ప్రైవేట్ రంగ బ్యాంకు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ నేడు గిగాని ప్రారంభించింది. ఇది గిగ్ వర్కర్లు/ ఫ్రీలాన్సర్‌ల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఉత్పత్తులు మరియు సేవల పూర్తి ఆర్థిక సూట్. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, గిగ్ బ్యాంకింగ్, స్టార్టప్‌లు మరియు గవర్నమెంట్ & ఇనిస్టిట్యూషనల్ బిజినెస్ హెడ్ సునాలీ రోహ్రా మాట్లాడుతూ, "వివిధ ఫ్రీలాన్సర్ విభాగాలలో పలు రకాల అవసరాలను తీర్చేందుకు రూపొందించిన ఆర్థిక ఉత్పత్తుల సమగ్ర సూట్‌ను అందుబాటులోకి తీసుకువస్తున్నందుకు మేము సంతోషిస్తున్నాము. మా ఉత్పత్తులలో ప్రత్యేకమైన సేవింగ్స్ ఖాతా, కరెంట్ ఖాతా, డెబిట్ కార్డ్‌లు, పలు ప్రత్యేకమైన ఆఫర్‌లతో కూడిన క్రెడిట్ కార్డ్‌లు, రోజుకు రూ.20కే ఆరోగ్య బీమా మరియు "ఎప్పుడు వీలైతే ఎంత కుదిరితే అంత పెట్టుబడి పెట్టవచ్చు" అనే సౌకర్యవంతమైన పెట్టుబడి ఉత్పత్తులు ఉన్నాయి. సంప్రదాయ సిప్ మరియు అనుకూల రిటెయిల్ ఆస్తి ఉత్పత్తులకు భిన్నంగా ఇవి ఉంటాయి. ఆదాయం మరియు స్వాతంత్ర్యం ఈ జీవన విధానాన్ని అవలంబించేలా ప్రజలను ప్రేరేపిస్తుంది. వాస్తవానికి ఇది డిజిటల్ పర్యావరణ వ్యవస్థ వృద్ధి మరియు చాలా వరకు రిమోట్ పని ధోరణి ద్వారా శక్తిని పొందింది" అని వివరించారు. భారతదేశంలో గిగ్ వర్కర్ల సంఖ్య 30 నుంచి 50 మిలియన్ల మంది ఉన్నారని అంచనా వేయగా, ఈ విభాగంలో నానాటికీ వృద్ధి కనిపిస్తోంది.

# రోడ్లు ఊడ్చే ఉద్యోగాలకు డిగ్రీ, పీజీ అభ్యర్థులు దరఖాస్తు

ముందడుగు హర్యానా:
హర్యానా రాష్ట్రంలోని ప్రభుత్వ శాఖలు, మున్సిపాలిటీలు ఉద్యోగాలను భర్తీ చేస్తుంటాయి. తాజాగా స్వీపర్ ఉద్యోగాల కోసం హెచ్‌కేఆర్ఎన్ ఒక ప్రకటన జారీ చేసి దరఖాస్తులు ఆహ్వానించింది. ఈ ఉద్యోగాలకు ఆగస్టు 6 నుంచి సెప్టెంబరు 2 వరకు ఏకంగా 39,990 మంది పట్టభద్రులు, 6,112 మంది పీజీ చదివిన వారు దరఖాస్తు చేసుకున్నారు. 12వ తరగతి పూర్తి చేసిన మరో 1,17,144 మంది సైతం దరఖాస్తు పెట్టుకున్నారు. ఇంతలా పోటీ ఉండేందుకు ఇవేమీ ప్రభుత్వం కల్పించే శాశ్వత ఉద్యోగాలు సైతం కావు. జీతం కూడా భారీగా ఏమీ లేదు. కేవలం రూ.15 వేల నెలవారీ వేతనంతో ఇచ్చే కాంట్రాక్టు ఉద్యోగాలు ఇవి. పొరపాటున దరఖాస్తు చేశారని చెప్పడానికి కూడా వీలు లేదు. ఉద్యోగ ప్రకటనలోనే ఉద్యోగ బాధ్యతలు, చేయాల్సిన పనులను స్పష్టంగా పొందుపరిచారు. రోడ్లు, బహిరంగ ప్రదేశాలను ఊడ్చడం, శుభ్రం చేయడం, చెత్త తొలగించడం వంటి పనులు చేయాల్సి ఉంటుందని ముందే పేర్కొన్నారు. అయినప్పటికీ ఇంత భారీ సంఖ్యలో డిగ్రీలు, పీజీలు చదివిన యువత పోటీ పడుతున్నారంటే బీజేపీ పాలిత హర్యానాలో, దేశంలో నిరుద్యోగం ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చనే విమర్శలు వస్తున్నాయి.



ముందడుగు
గురువారం, 05-09-2024, హైదరాబాద్

## కణితి బదులు కాలేయం
# తొలగించిన వైద్యులు
## అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయిన వృద్ధుడు



ముందడుగు జాతీయం:
ఓ వైద్యుడు శస్త్ర చికిత్స కోసం ఆసుపత్రికి రావడంతో వైద్యులు కణితి బదులు పొరపాటుగా కాలేయం తొలగించడంతో ఓ వృద్ధుడు మృతిచెందిన ఘటన అమెరికాలో చోటుచేసుకుంది. న్యూయార్క్ పోస్ట్ ప్రకారం విలియం బ్రయాన్ (70) అతడి భార్య బెవర్లీ ఫ్లోరిడాలో నివాసం ఉంటున్నారు. గత వారం విలియంకు తీవ్రమైన కడుపు నొప్పి రావడంతో స్థానిక ఆసుపత్రికి తరలించారు. వివిధ పరీక్షల అనంతరం వృద్ధుడి కాలేయంపై కణితి ఉందని, వెంటనే ఆపరేషన్ చేయాలని డాక్టర్లు చెప్పడంతో కుటుంబసభ్యులు అందుకు అంగీకరించారు. ఆపరేషన్ సమయంలో డాక్టర్ పొరపాటుగా వృద్ధుడి కాలేయాన్ని తొలగించడంతో అతడు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. దీంతో పోలీసులు జనరల్ సర్జన్ డాక్టర్ థామస్ షక్నోవ్స్కీ, ఆసుపత్రి చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ క్రిస్టోఫర్ బకానీలను అదుపులోకి తీసుకొని న్యాయస్థానం ముందు హాజరుపరిచారు. విధుల నుంచి తొలగించారు.

## వరదల వల్ల ప్రాణ నష్టాన్ని నివారించని అధికారులు
# ఉత్తర కొరియాలో 30 మంది అధికారులకు ఉరి
## దేశాధినేత కిమ్ జాంగ్ ఉన్ కీలక ఆదేశాలు





ముందడుగు ఉత్తరకొరియా:
ఉత్తర కొరియాలో వరదల వల్ల తీవ్ర వరదల వల్ల సుమారు 4 వేల మంది మరణించినట్లు తెలుస్తోంది. అయితే వరదల వల్ల ప్రాణనష్టాన్ని నివారించడంలో ప్రభుత్వ అధికారులు విఫలం అయ్యారు. ఈ నేపథ్యంలో ఆ దేశాధినేత కిమ్ జాంగ్ ఉన్ కీలక ఆదేశాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. సుమారు 20 నుంచి 30 మంది అధికారులను ఉరి తీయాలని ఆయన ఆదేశాలు జారీ చేసినట్లు దక్షిణ కొరియా మీడియా పేర్కొన్నది. ఇటీవల చాగంగ్ ప్రావిన్సులో వచ్చిన వరదల వల్ల వేలాది మంది మరణించారు. అనేక మంది నిరాశ్రయులయ్యారు.


ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించలేకపోయిన అధికారులకు మరణ దండన విధిస్తున్నట్లు ఉత్తర కొరియాపై ఆరోపణలు వస్తున్నాయి. నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు ఉత్తర కొరియా అధికారులు వెల్లడించారు. గత నెలలోనే వరద బాధిత ప్రాంతాలకు చెందిన 30 మంది అధికారులను ఉరితీసినట్లు చోసున్ టీవీకి చెందిన ఓ రిపోర్టు పేర్కొన్నది. మరణశిక్ష విధించిన అధికారుల వివరాలను స్థానిక మీడియా వెల్లడించలేదు. అవినీతి, విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించారన్న కారణంతో 20-30 మంది ప్రభుత్వ అధికారులకు గత నెల మరణశిక్ష విధించినట్లు దక్షిణకొరియా మీడియా ఓ కథనంలో ప్రచురించగా.. ఆ తరువాత కొద్ది రోజులకు వారందరికీ మరణశిక్ష అమలు చేశారని కథనంలో పేర్కొంది. అయితే సదరు అధికారుల వివరాలు, శిక్ష, అమలు తదితర విషయాలు బయటకు రాలేదు. మరణ శిక్షకు గురైన వారిలో చాగాంగ్ ప్రావిన్స్ ప్రావిన్షియల్ పార్టీ కమిటీ సెక్రటరీ కాంగ్ బాంగ్ హూన్ కూడా ఉన్నట్లు తెలుస్తోంది. విపత్తు సమయంలో అధ్యక్షుడు కిమ్ అత్యవసర సమావేశాన్ని నిర్వహించగా.. బాంగ్ హూన్‌ను విధుల నుంచి తొలగిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఆయనకు సైతం మరణ శిక్ష పడి ఉండవచ్చని దక్షిణ కొరియా మీడియా కోడై కూస్తోంది.

## బైక్‌ల మీద వచ్చి 100 మందిని
# కాల్చి చంపారు
## నైజీరియాలోని ఓ గ్రామంలో మిలిటెంట్ల కిరాతకం



ముందడుగు జాతీయం:
ఆఫ్రికా దేశం నైజీరియాలో మరో ఘోరం చోటుచేసుకుంది. ఈశాన్య రాష్ట్రం యోబెలో బొకోహరమ్ మిలిటెంట్లు గ్రామాలపై విరుచుకుపడ్డారు. కన్పించినవారిని కన్పించినట్లుగా కాల్చిచంపారు. ఈ కిరాతక దాడుల్లో 100 మందికి పైగా ప్రాణాలు కోల్పోయినట్లు పోలీసులు వెల్లడించారు. యోబెలోని తర్మువా కౌన్సిల్ ప్రాంతంలో దాదాపు 50 మంది ఉగ్రవాదులు మోటార్ సైకిళ్లపై వచ్చి ఈ దాడికి తెగబడ్డారు. మార్కెట్లు, ప్రార్థనా స్థలాలు, ఇళ్లల్లోకి చొరబడి కాల్పులు జరిపారు. భవనాలను నిప్పుబెట్టి బీభత్సం సృష్టించి అనేకమందిని పొట్టనబెట్టుకున్నారు. ఈ ఘటనలకు బొకోహరమ్ ఇస్లామిక్ సంస్థే కారణమని పోలీసులు ప్రాథమికంగా నిర్ధరించారు. ఈ దాడుల్లో ఇప్పటివరకు 102 మంది మృతదేహాలను పోలీసులు గుర్తించారు. ఇంకా చాలా మంది ఆచూకీ తెలియరాలేదని, మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు.

## వాహన రుణాల కోసం
# అవగాహన ఒప్పందపత్రం
## సంతకాలు చేసుకున్న హెచ్‌డీఎఫ్‌సీ, జెఎల్ఆర్ ఇండియా






ముందడుగు హైదరాబాద్:
ఆటో ఫైనాన్సింగ్ కోసం భారతదేశంలోని ప్రముఖ ప్రైవేట్ రంగ బ్యాంకు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, జేఎల్ఆర్ ఇండియా కోసం అవగాహన ఒప్పంద పత్రంపై సంతకాలు చేసుకున్నాయి. బ్యాంక్ ఇప్పుడు జేఎల్ఆర్ ప్రాధాన్య వాహన ఫైనాన్షియర్ కానుంది. ఇది వినియోగదారులకు ప్రత్యేక ఫైనాన్సింగ్ పథకాలు, ప్రత్యేక ఆఫర్లు/ కార్యక్రమాలు మరియు ప్రాధాన్యతా సేవలు/ ఎంగేజ్‌మెంట్ వంటి అనేక ప్రయోజనాలను అందుబాటులోకి తీసుకువస్తుంది. రెండు బ్రాండ్ల మిశ్రమ బలాన్ని ఉపయోగించడం ద్వారా, వినియోగదారులకు అంతరాయం లేని ఫైనాన్సింగ్ ఎంపికలు, ఆధునిక లగ్జరీ కార్ల కొనుగోలు అనుభవాన్ని అందించడమే దీని లక్ష్యం. జేఎల్ఆర్ మోడల్స్ మొత్తం శ్రేణికి సంబంధించిన ఆఫరింగ్‌లను కలిగి ఉన్న ఒప్పంద పత్రంపై జేఎల్ఆర్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్- రాజన్ అంబ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ రిటైల్ అసెట్స్ గ్రూప్ హెడ్ అరవింద్ వోహ్రా సంతకాలు చేశారు. ఈ సందర్భంగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ నుంచి ఇతర సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లు, అఖిలేష్ కుమార్ రాయ్ - బిజినెస్ హెడ్, ఆటో లోన్స్ & ఇన్వెంటరీ ఫైనాన్స్ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఉన్నారు.

ముందడుగు
గురువారం,
05-09-2024,
హైదరాబాద్

## అరేనా మోడ్ లేదా టీడీఎం మోడ్‌లో డాల్బీ అట్మోస్‌తో లీనమయ్యే గేమింగ్




ముందడుగు హైదరాబాద్: లీనమయ్యే వినోద అనుభవాలలో అగ్రగామిగా ఉన్న డాల్బీ లేబొరేటరీస్, డాల్బీ అట్మోస్ ఆడియో ఇప్పుడు, భారతదేశంలోని యువత అత్యంత ఇష్టపడే బ్యాటిల్ రాయల్ గేమ్ అందుబాటులోకి వచ్చిందని దాని రూపకర్తలు క్రాఫ్టాన్ ప్రకటించింది. బీజీఎంఐ అరేనా లేదా టీమ్ డెత్ మ్యాచ్ మోడ్‌లో, గేమింగ్ అనుభవంలో వాస్తవంలో వినిపించే శబ్దాన్ని అగ్రస్థానంలో ఉంచుతుంది.

క్రాఫ్టాన్ ఇండియా బిజినెస్ డెవలప్‌మెంట్ హెడ్ సిద్దార్థ్ మెర్రోత్రా మాట్లాడుతూ, “మొబైల్ గేమింగ్‌లో సౌండ్ అనేది ఒక పరివర్తన మూలకం. బీజీఎంఐకి అద్భుతమైన డాల్బీ అట్మోస్ ఇమ్మర్సివ్ ఆడియో అనుభూతిని అందించడం పట్ల మేము చాలా థ్రిల్ అయ్యాము. డాల్బీ అట్మోస్ గేమింగ్ అనుభవాన్ని గణనీయంగా పెంచుతుంది. ఆటగాళ్లకు మరింత మమేకమైన ఎంగేజ్‌మెంట్‌ను అందిస్తుంది. క్రాఫ్టాన్‌లో, మొబైల్ గేమింగ్ పరిమితులను అధిగమించాలనే మా అభిరుచి, తాజా ఆవిష్కరణలను అన్వేషించేందుకు, ఏకీకృతం చేస్తూ మమ్మల్ని ముందుకు నడిపిస్తోందని అన్నారు.



## మొక్కలు నాటడం, పెంచడం ప్రతి ఒక్కరి బాధ్యత

### సత్యసాయి విద్యావిహార్ ప్రిన్సిపాల్ పద్మజ



ముందడుగు హైదరాబాద్: భారతీయ భీమా సంస్థ 68వ వార్షికోత్సవం సంధర్బంగా డీడీ కాలనీలోని శ్రీ సత్యసాయి విద్యావీహార్ లో సామూహిక మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మజ ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో వివిధ రకాల పూల మొక్కలు నాటారు. పద్మజ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మొక్కలను నాటి, వాటిని పెంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. మొక్కల పెంపకం ఆవశ్యకతపై పిల్లలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసీ సీనియర్ డివిజనల్ మేనేజర్ ప్రమోద్ కుమార్ సాహూ, మార్కెటింగ్ మేనేజర్ ప్రసాద్ రావు, శివశంకర్ రావు, ఏఓ వర్ధినేని గిరిధర శ్రీనువాస్ పాఠశాల సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గోన్నారు.

# కలిసి చేస్తే.. కలదు సుఖం

**ఆలుమగల బంధం సమయంతో ముడిపడి ఉంటుంది. ఇద్దరూ ఎంత ఎక్కువ సమయం కలిసి గడిపితే.. ఆ బంధం అంత చిక్కగా తయారవుతుంది. ఇంటిపని, ఆఫీసు, పిల్లల పెంపకం, ఇతర బాధ్యతల కారణంగా.. దంపతులిద్దరూ ఓ గంటైనా కలిసి గడిపేందుకు వీలు చిక్కకపోవచ్చు. కానీ, ఏ పనిచేసినా.. ఇద్దరూ కలిసి చేస్తే ఆ కిక్కే వేరుగా ఉంటుంది. ఇంటిపని, వర్కవుట్లు, యోగా కలిసి సాధన చేస్తే... శారీరక ఆరోగ్యంతోపాటు మానసిక ఆనందం పొందవచ్చు. భాగస్వామితో కలిసి యోగా చేస్తే.. కలిగే యోగాలేంటో చూద్దాం..**

- భాగస్వామితో యోగ సాధన ఇద్దరి మధ్య కమ్యూనికేషన్‌ను పెంచుతుంది. పార్ట్‌నర్ శరీర ధర్మాన్ని అర్థం చేసుకునే వీలు దొరుకుతుంది. అంతేకాదు, వివిధ ఆసనాల భంగిమలు.. పెండ్లినాటి తొలి రోజులను గుర్తుకుతెస్తాయి. ఆ మధుర క్షణాలు మళ్లీ మీ మధ్య చిలిపి సంభాషణలకు తెరదీస్తాయి.
- యోగాలో కొన్ని ఆసనాలకు పరస్పర సహకారం అవసరం అవుతుంది. ఈ క్రమంలో శారీరకంగా మరింత చనువు పెరుగుతుంది. దీని ప్రభావం మానసికంగా మీ మధ్య దూరాన్ని చెరిపేస్తుంది.
- యోగా, వాకింగ్ లాంటివి ఒంటరిగా చేస్తున్న క్రమంలో, కొన్నాళ్లకు బోరింగ్ అనిపిస్తుంది. వాయిదాలు మొదలవుతాయి. సాధన కుంటుపడొద్దంటే.. జంటగా యోగ సాధన ప్రారంభించి చూడండి.. ఎప్పుడెప్పుడు తెల్లారుతుందా, ఇంకెప్పుడెప్పుడు ఆసనాలు వేద్దామా అన్న ఉత్సుకత కలుగుతుంది.
- ప్రతి ఉదయం ఇద్దరూ గడిపిన క్షణాలు.. ఆ రోజంతా మిమ్మల్ని ఫ్రెష్‌గా ఉంచుతాయి. సాధన కొనసాగే కొద్దీ.. ఇద్దరి శరీరాలు మేలైన ఆకృతి సంతరించుకుంటాయి. ఇది ఇద్దరి మధ్యా అనుబంధాన్ని ఇనుమడింపజేస్తుంది.

ముందడుగు
గురువారం, 05-09-2024, హైదరాబాద్



# పెళ్లిపై ఆసక్తికర వ్యాఖ్యలు చేసిన మిల్కీ బ్యూటీ తమన్నా భాటియా..!

మిల్కీబ్యూటీ తమన్నా భాటియా గురించి ప్రత్యేకంగా పరిచయం అవసరం లేదు. దాదాపు రెండు దశాబ్దాలుగా టాలీవుడ్‌లో అగ్రహీరోయిన్‌గా కొనసాగుతున్నది. 2005లో తెలుగులో శ్రీ మూవీతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత వరుస సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా మారింది. తక్కువ సమయంలో టాలీవుడ్‌లో టాప్ హీరోయిన్‌గా ఎదిగింది. ప్రస్తుతం తెలుగుతో పాటు తమిళం, హిందీలోనూ సినిమాలు, వెబ్ సిరీస్ చేస్తూ అలరిస్తున్నది. కొంతకాలంగా విజయ్ వర్మతో మిల్కీబ్యూటీ డేటింగ్ చేస్తున్నది. పెళ్లి చేసుకుంటామని ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత త్వరలోనే పెళ్లి పీటలక్కెబోతున్నట్లుగా వార్తలు వచ్చాయి. తమన్నా ఎక్కడికి వెళ్లినా పెళ్లిపై ప్రశ్నలు ఎదురుకావడంతో దాట వేస్తూ వచ్చింది. తాజాగా అందరినీ షాక్‌కు గురి చేస్తూ పెళ్లిపై కీలక కామెంట్స్ చేసింది. ప్రస్తుతం తమన్నా కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. మిల్కి బ్యూటీ హైదరాబాద్‌లో ఓ షాప్ ఓపెనింగ్ కార్యక్రమానికి అతిథిగా హాజరైంది. ఈ సందర్భంగా పెళ్లిపై పలువురు జర్నలిస్ట్‌లు ప్రశ్నించారు. తాను పెళ్లి చేసుకోవడం లేదు.. కంగారు పడొద్దంటూ వ్యాఖ్యానించింది. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నది. ఇదిలా ఉండగా.. తమన్నా బాలీవుడ్‌పై దృష్టి సారించింది. హీరోయిన్‌తో పాటు అతిథిపాత్రల్లోనూ నటిస్తున్నది. చివరిసారిగా తమిళ రిమేక్ మూవీ బాక్‌లో కనిపించింది. ప్రస్తుతం తెలుగులో ఓదెల-2 మూవీలో నటిస్తున్నది. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ కొనసాగుతున్నది.



# ది గోట్ కథకు నా పాత్ర చాలా ముఖ్యం

## మీనాక్షి చౌదరి

కోలీవుడ్ స్టార్ యాక్టర్ విజయ్ (Vijay) కాంపౌండ్ నుంచి వస్తున్న చిత్రం ది గోట్ (The Greatest Of All Time). వెంకట్ ప్రభు (Venkat Prabhu) దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. సెప్టెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో తమిళం, తెలుగు, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. మరికొన్ని గంటల్లో సినిమా రిలీజ్ కానున్న నేపథ్యంలో మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. సినిమా విడుదల సందర్భంగా మీడియాతో సినిమా విశేషాలు షేర్ చేసుకుంది. ఈ చిత్రంలో నేను మోడ్రన్ యువతి పాత్రలో కనిపిస్తాను. నేను నిజ జీవితంలో ఎలా ఉంటానో.. అంతే సారుప్యంగా, ఫన్నీగా నా క్యారెక్టర్ ఉంటుంది. సినిమాలో ప్రతీ పాత్రకు ప్రత్యేకమైన ప్రాధాన్యత ఉంటుంది. సినిమా కథకు నా పాత్ర చాలా ముఖ్యమైందంటూ చెప్పుకొచ్చింది మీనాక్షి చౌదరి. పొలిటికల్ థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కుతోన్న ఈ చిత్రంలో పోషిస్తుండగా.. ప్రేమలు ఫేం మమితా బైజు కీలక పాత్రలో నటిస్తోంది.

ఈ మూవీలో ప్రశాంత్, ప్రభుదేవా, స్నేహ, లైలా, యోగిబాబు మిక్ మోహన్, జయరాం, వీటీవీ గణేశ్, అజ్మల్ అమీర్, మనోబాల ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఏజీఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రొడక్షన్ బ్యానర్‌పై తెరకెక్కిస్తుండగా.. యువన్ శంకర్ రాజా మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నాడు.